విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 24 నవంబర్ 2024 8 పేజీలు

మహిళలకు స్వేచ్ఛ ఇవ్వాలి

- పనిచేసే ప్రదేశాల్లో వేధింపులు సహించేది లేదు
- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర - ఒంగోలు : మహిళలకు స్వేచ్ఛ ఇవ్వాలని, పనిచేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు నివారించాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో 'పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, పరిష్కారం) చట్టం-2013కు సంబంధించి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సీనియర్ సివిల్ జడ్జి జి.దీనా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అన్నీ ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం అండ్ పరిష్కార) చట్టం, 2013 పటిష్టంగా అమలు జరిగేలా ప్రతి మహిళ ఈ చట్టంపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి జి.దీనా మాట్లాడుతూ మహిళలకు రాజ్యాంగపరంగా ఇచ్చిన హక్కులను పరిరక్షించడం, పనిచేస్తున్న ప్రదేశాల్లో ఉద్యోగ భద్రతా కల్పించడం, ఉద్యోగ విధులు నిర్వర్తించడానికి సంతోషకరమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడం పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం, 2013 యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వ, స్వచ్ఛంద, క్రీడా, సహకార, విద్యా తదితర సంస్థలతో పాటు నర్సింగ్ హోంలు, పరిశ్రమలు, ఆసుపత్రులు, కార్పొరేషన్లు, స్వయం ఉపాధులు, బ్యాంకులు, మరే ఇతర పనిచేసే చోటనైనా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారందరిపై ఈ చట్టం వర్తిస్తుందని తెలిపారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కారాలు) చట్టంగా అధికారికంగా పిలువబడే పీఓఎస్‌హెచ్ చట్టం ఏర్పాటును 1997లో భారత సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పుతో గుర్తించవచ్చునని దీనిని సాధారణంగా విశాఖ కేసు అని పిలుస్తారన్నారు. విశాఖ తీర్పు తర్వాత పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులను పరిష్కరించడానికి ప్రత్యేకంగా ఒక సమగ్ర చట్టాన్ని రూపొందించి ఆమోదించే ప్రయత్నాలు జరిగాయని, అందులో భాగంగా 2013 డిసెంబర్ 9న పీఓఎస్‌హెచ్ చట్టంగా అమల్లోకి వచ్చిందని ఆమె వివరించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన షీ బాక్స్ (ఫిర్యాదుల బాక్స్)ను కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. ఈ వర్క్ షాప్‌లో డీఆర్డీఏ పిడి వసుంధర, జిల్లా దివ్యాంగుల శాఖ ఏడి శ్రీమతి అర్చన, వివిధ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన
మద్యం సీసాలు ధ్వంసం

విశాలాంధ్ర-టంగుటూరు : అక్రమ మద్యం చేసింది పట్టుబడిన మద్యం సీసాలను టంగుటూరులోని కొండేపి రోడ్డు ఫ్లైఓవర్ వద్ద శనివారం పోలీసులు ధ్వంసం చేశారు. ప్రకాశంజిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు 2023 2024 సంవత్సరాలలో టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన అక్రమ మద్యం కేసుల్లో 380 వాటర్ బాటిల్ 16 ఫుల్ బాటిల్ మూడు బీరు బాటిల్స్ ను ధ్వంసం చేశారు. 30 కేసుల్లో 399 బాటిల్స్ ను మరియు నాటు సారాకి సంబంధించిన కేసులో 15 లీటర్ల నాటు సారాని కూడా ధ్వంసం చేశారు. ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, ఎక్సైజ్ డిఎస్పి పి ఈ వెంకట్, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, ఎక్సైజ్ సీఐ ఈశ్వర్ రావు, టంగుటూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు, టంగుటూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్‌కు కట్టుబడి ఉండేదే
నిజమైన ధర్మం
వార్త మెయిన్‌లో

రైతాంగ సమస్యల పరిష్కరించాలి

26న చలో కలెక్టరేట్

విశాలాంధ్ర - మార్టూరు : రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటం అవసరమని ఈనెల 26వ తేదీ జిల్లా కేంద్రం బాపట్ల కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాకు రైతులు విరివిగా హాజరై జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఈనెల 15వ తేదీ నుండి నిర్వహిస్తున్న ప్రచార జాతాలో భాగంగా శనివారం సాయంత్రం మార్టూరులో నిర్వహించిన ప్రచారంలో భాగంగా నాయకులు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అందుకు వంత పాడుతుందని పార్టీలకు అతీతంగా రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం పోరాడవలసిన అవసరం రైతులకు ఉందని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు, బబ్బేపల్లి సాంబయ్య, రామారావు,బత్తుల హనుమంతరావు, బి.సూరిబాబు, వి.కృష్ణమూర్తి, వై.రాంబాబు, సాంబయ్య పాల్గొన్నారు.

నివేశన స్థలాల కోసం నినదించిన నిరుపేదలు

- ప్రభుత్వం హామీ నిలబెట్టుకోవాలి : బత్తుల శామ్యూల్
- ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి : మేడా వెంకట్రావు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భారత కమ్యునిస్టు పార్టీ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంల సంయుక్త ఆధ్వర్యంలో నివేశన స్థలాల కోసం నిరుపేదలు నినదించారు. చీరాల మండలం రామకృష్ణా పురం పంచాయితీ పరిధిలో ఉన్న హైమ హాస్పిటల్ నుండి పంచాయితీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.గర్భిణీ స్త్రీలు,ఐసు వ్యాపారం చేసే మహిళ బండితో సహ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీపీఐ నాయకులు, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ నిరుపేదలకు నీడ ఉండాలని ఎన్నికల ప్రచారంలో,గెలిచిన తర్వాత శాసన సభలోనూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల చొప్పున నివేశన స్థలాలను ఇస్తామన్నారని ఆ హామీ నిలబెట్టుకోవాలన్నారు. గత వైకాపా ప్రభుత్వం పట్టణాల్లో సెంటు పల్లెల్లో సెంటున్నర స్థలాలతో జగనన్న కాలనీలు ఎందుకు ఉపయోగ పడవన్నారు.అర్జీలు ఇచ్చిన తర్వాత గృహాలు నిర్మించి ఇచ్చేవరకు భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందన్నారు.జిల్లా కౌన్సిల్ సభ్యులు మేడా వెంకట్రావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినప్పటికీ పేద ప్రజలు గూడు కోసం పోరాటాలు చేయవలసి రావడం దురదృష్ట కరమన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు నాలుగు లక్షల రూపాయలు కాకుండా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చీరాల నియోజక వర్గ కార్యదర్శి చిరుమల ప్రకాష్ మాట్లాడుతూ నిజమైన పేదలను గుర్తించి గృహాలు మంజూరు చేయాలని కోరారు.మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అనంతరం అర్జీదారులతో వ్యక్తిగతంగా దరఖాస్తులను పంచాయితీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, కృపానిధిలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు అచ్యుతుని బాబూరావు, కె.పీటర్ పాల్, ఆర్.కుమార్, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతో ఎమ్మెల్యే 'దామచర్ల' భేటీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి కార్య క్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో దామచర్ల జనార్ధన్ రావు చర్చించారు. ఈ మేరకు అసెంబ్లీ సమా వేశాలు ముగిసిన అనంతరం అసెంబ్లీ ఆవరణలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబుతో వారిద్దరు సమావేశమయ్యారు. నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలపై మరియు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు గురించి ప్రధానంగా చర్చించారు.

ఆర్థిక సాయం రూ.25 వేలు అందజేత

విశాలాంధ్ర-పామూరు : పట్టణానికి చెందిన డ్రైవర్ దేవసపల్లి అనిల్ అనారోగ్యముతో ఇటీవల మృతి చెందారు. పేద కుటుంబానికి చెందిన డ్రైవర్ అనిల్ మృతి చెందడంతో భార్య పిల్లలు కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు మెంటా నరసింహారావు మరియు అతని మిత్రులు కలసి 25వేల రూపాయలు ఆర్థిక సాయంను శనివారం సాయంత్రం మృతుని భార్యకు అందజేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : విజయవాడలోని ఇంద్రకీలాద్రి పై కొలువైన కనకదుర్గ అమ్మవారిని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు.

ఎమ్మెల్యే ముత్తుములకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గిద్దలూరు : ఏపీ అసెంబ్లీ సమావేశాలు ముగించుకొని, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులుగా నియమితులైన గిద్దలూరు పట్టణానికి వచ్చిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి ఏపీ పీఏసీ కమిటీలో స్థానం కల్పించటం తమ నియోజకవర్గానికి ఎంతో గర్వకారణంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి గిద్దలూరు నియోజకవర్గం తరుపున ధన్యవాదములు తెలిపారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గిద్దలూరు న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడంతో పాటు క్రమశిక్షణ, చక్కని అధ్యయనం ద్వారా అభ్యున్నతి సాధించాలని ఆకాంక్షించారు, అక్రమ నిర్బంధం నుండి హెబియస్ కార్పస్ పిటిషన్ ద్వారా తక్షణం న్యాయం లభిస్తుందన్నారు, బాల్య వివాహాలు నిరోధానికి, బాల కార్మిక వ్యవస్థ లేకుండా చేసేందుకు చట్టాలు ఉన్నాయని వేధింపుల నిరోధానికి చట్టాలు ఉన్నాయని వివరించారు. చదివే వయసులో ప్రేమ పేరుతో కొందరు భవితవ్యాన్ని కోల్పోతున్నారని ఇటీవల కాలంలో మైనర్ బాలికలు బాలురు అదృశ్యం అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, యువత పెడదారి పట్టకూడదన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యపానం వంటి అలవాట్లకు యువత దూరంగా ఉండాలన్నారు.

ర్యాగింగ్, ఫోక్సో తదితర చట్టాల గురించి జడ్జి విద్యార్థులకు వివరించారు, తొలుత ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ. సైమన్ విక్టర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాల్యాద్రి, లీగల్ వాలంటీర్లు ఎన్జీవోలు చిట్టూరి ఏలియా, యోబు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఈ-పంట' నమోదు ఆధారంగా పంటల బీమా చెల్లింపు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : 2024 రబీ సీజన్ ఈ-పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల బీమా చెల్లించడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ పేర్కొన్నారు. మండలంలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో శనివారం మీ సేవ, సీఎస్ సీ సెంటర్ నిర్వాహకులకు, రైతు సేవా కేంద్ర సిబ్బందికి ఫసల్ బీమా యోజనగురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 2024 రబీ సీజన్ లో వేసిన పంటలకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంటల భీమా ప్రీమియంను రైతులు ఐసీఐసీఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ కంపెనీకి బేస్తవారి పేట సీఎస్ఈ సెంటర్ లలో చెల్లించి, ఏదైనా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలకు నష్టం వాటిల్లితే ఇన్సూరెన్స్ కంపెనీ వారీ నుండి నష్టపరిహారం (పంటల బీమా)ను పొందవచ్చని తెలిపారు. ఈ రబీ సీజన్ లో వేసిన శనగ, మిరప, వరి, మొక్క జొన్న, జొన్న, మినుము పంటలకు మాత్రమే ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టుకోవాలని సూచించారు. రైతులు బీడు భూములకు, పంట వేయని భూములకు అనవసరంగా ఇన్సూరెన్స్ ప్రీమియం చేయవద్దని చెప్పారు. రైతులు ఏ సర్వే నెంబర్ లో పంట వేస్తే అదే సర్వే నెంబర్ కు ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టాలన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ దగ్గర ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి నారా ఆది గణేష్, 16 రైతు సేవా కేంద్ర సిబ్బంది, మీ సేవా, సీఎస్ఈ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల మంజూరుకు నూతన మార్గదర్శకాలు జారీ

- జిల్లా ఎస్సీ సంక్షేమాధికారి లక్ష్మానాయక్ వెల్లడి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : 2024- 25 విద్యాసంవత్సరంలో పోస్ట్ మెంట్రిక్ స్కాలర్ షిప్ మంజూరుకు నూతన మార్గదర్శకాలు మంజూరు అయినట్లు జిల్లా ఎస్సీ సంక్షేమాధికారి లక్ష్మానాయక్ తెలిపారు. ఎస్సీ విద్యార్థులకు స్టూడెంట్స్ ఖాతాలకు నగదు విడుదల చేస్తారని చెప్పారు. మిగిలిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఖాతాలకు నగదు మంజూరు చేస్తారని చెప్పారు. ఆయా విద్యార్థులకు ఎఫ్ ఆర్ ఎస్ హాజరు 60 శాతం ఉండాలని తెలిపారు. విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్స్, యాజమాన్యం విద్యార్థులను వివరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

భైరవకోనను సందర్శించిన కరికాల వలవన్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ది పుణ్యక్షేత్రమైన, పర్యాటక కేంద్రమైన భైరవకోనను శనివారం మాజీ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ కరికాల వలవన్ భైరవకోనను సందర్శించారు. ఆయన ముందుగా భైరవకోనలోని జలపాతాన్ని తిలకించిన అనంతరం త్రిముఖ దుర్గాంబను, కాళభైరవేశ్వరస్వామి, శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన అర్చకులు రామ్మూర్తి శర్మ ఆయకు శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కరికాల వలవన్ ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలో పలు పర్యాయాలు ఇష్టంగా భైరవకోను సందర్శి స్తుండేవారు. అలాంటి సమయంలో భైరవకోన కొంతమేర అభివృద్ధి చెందింది. ఆయన వెంట ఈఓ వంశీకృష్ణారెడ్డి, మాజీ సర్పంచి నరసరాజు ఉన్నారు.

మహారాష్ట్రలో గెలుపుతో బీజేపీ సంబరాలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఇటీవల మహారాష్ట్ర, జార్ఖండ్. ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడట ముజరిగింది. ఈ సందర్భముగా ఒంగోలులో పెద్ద ఎత్తున కార్యకర్తలు గుమిగూడి భాణా సంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగ య్య యాదవ్ మాట్లాడుతూ మహారాష్ట్రలో కనీ వినీ ఎరుగని రీతిలో బిజెపి విజయ ఢంకా మోగించి మోడీ నాయకత్వాన్ని మరొక్క సారి బలపరిచిందని. ఎన్నికలు జరిగిన అన్నిచోట్లా అవకాశవాద పునాదుల మీద ఏర్పడిన కాంగ్రెస్ పార్టీకీ మహారాష్ట్ర ఉత్తర ప్రదేశ్ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని. ఈ రోజు ఫలితాలు జాతీయ వాదానికి అనుకూలముగా వచ్చాయని. రాహుల్ గాంధీ దేశ ప్రజలను కులాలవారీగా విభజించాలని చూస్తూ ప్రపంచ దేశాలలో భారత దేశ పరువు తీస్తున్నాడని, ఈ ఫలితాలు చూసిన తరువాతైనా కాంగ్రెస్ పార్టీ కుహనా లౌకిక వాదులుకు గుణపాఠం రావాలని కోరారు. ఈ కార్యమంలో బొద్దులూరి ఆంజ నేయులు, ఐ సీతారామయ్య, రాయపటి అజయ్. మాకినేని అమరసింహ, ఏ.అనిల్.విజయ్ మోడీ. ఆంజనేయులు, కె రవి యాదవ్, పి మధు యాదవ్. ఎస్ రాజేష్ వర్మ,కటారి సుధాకర్ యాదవ్, పి.రాజు యాదవ్, పి.ప్రసాదరావు. గుఱ్ఱం సత్యనారాయణ గుఱ్ఱం రంగనాథ్. శివ.శేషు పాల్గొన్నారు

ఎంఈఓగా శర్వాణి బాధ్యతలు

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం మండల విద్యాశాఖ అధికారిగా టి.శర్వాణి నియమితులయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుండి ఆమెకు శనివారం అధికారికంగా ఉత్తర్వులు అందాయి. అధికారికంగా ఉత్తర్వులు అందుకున్న ఆమె శనివారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈమె ఇప్పటివరకు కంభం మండల విద్యాశాఖ అధికారిణి గా పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన శర్వాణి, ఆమె భర్త జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత టి.నాగ జగన్నాథ్‌లకు ఎంఈఓలు. బి.రామదాసు నాయక్, టి. శ్రీనివాసులు, పండిత పరిషత్తు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గోపాలుని రమేష్ బాబు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఒడ్డుల వీరారెడ్డి, ఎస్ టి యు ఏపీ జిల్లా అధ్యక్షులు కే.ఎర్రయ్య, జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి ,ఎంఈఓ ఆఫీసు సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బొకే అందజేసి అభినందనలు తెలిపారు. శర్వాణి భర్త టి. నాగ జగన్నాథ్ జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత అనే విషయం అందరికీ తెలిసిందే.

పశు వైద్యశాలలో పాము హల్‌చల్

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులోని పశు వైద్యశాలలో పాము హల్ చల్ చేసింది. శనివారం సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా మందుల బాక్సులు మధ్య పాము ప్రత్యక్షమైంది. దీంతో ఒక్కసారి ఉలిక్కిపడ్డ పశు వైద్య సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. ఎట్టకేలకు స్థానికులు సహకారంతో పామును బంధించి ఊరు బయట వదిలి వేశారు. దీంతో పశు వైద్య సిబ్బంది రెప్పపాటులో జరిగిన పరిణామంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ఎస్సై సంపత్ కుమార్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగిఉండాలని ఎస్సై సంపత్ కుమార్ అన్నారు. పుల్లలచెరువు మండలంలోని ముటుకుల సిద్ధార్థ హైస్కూలులోని విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ క్రైమ్,రోడ్డు భద్రత నియమాల గురించి శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ,సెల్ ఫోన్‌లో వచ్చే లోన్ యాప్‌ల జోలికి పోవద్దని హెచ్చరిం చారు. యాప్‌లలో ఇచ్చే లోన్‌లకు ఆశపడితే మన బాంక్ ఖాతాల్లో ఉన్న డబ్బులను సైబర్ నేరగాళ్ళు మింగేస్తున్నారని ఆయన తెలిపారు,సెల్ ఫోన్లలో వచ్చే లోన్ లకు ఆశ పడకుండా,గ్రామాల్లో వుండే ప్రభుత్వ,ప్రైవేట్ బ్యాంక్ లలో రుణాలు తీసుకోవాలన్నారు. మంచి నడవడికపైనే జీవితం ఆధారపడి ఉందన్నారు. పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదానం

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం రాచూరి సురేష్ ధర్మపత్ని భవ్య, కుమార్తె లక్ష్మీ జాహ్నవి, కుమారుడు వెంకట్ మోక్షిత్ అయ్యప్ప, భవాని, ఆంజనేయ, శివమాల స్వాములకు శనివారం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు ప్రారంభించారు. దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్యలు రాచూరి దారపనేని, బైరెడ్డి లకు స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కంబాల రోశయ్య, ఓగూరి నరసింహారావు, వాయినేని వైట్ మాల్యాద్రి, పోశం నరసింహారావు అయ్యప్ప స్వాములు, మాలలు ధరించిన స్వాములు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 8, 9 వార్డులలో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి మున్సిపల్ చైర్మన్ పర్యటించారు. ఈ వార్డుల్లోని కొన్ని ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరి, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసేందుకు గతంలో స్తంభాలను తరలించారు. అయితే కొన్నిచోట్ల స్థానికులు అభ్యంతరాలు తెలపడంతో పనులు ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులతో అభ్యంతరాలు తెలిపిన స్థానికులతో మున్సిపల్ చైర్మన్ చర్చించి, ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎనిమిదవ వార్డులోని ప్రజలు త్రీఫేస్ విద్యుత్ అవసరమని కోరగా అధికారులు అంజనాలు తయారుచేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు. స్థానికుల నుండి సానుకూలత వ్యక్తం కావడంతో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ఇబ్బందులు తొలిగాయని, పనులు మొదలుపెట్టి, స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు మున్సిపల్ చైర్మన్ సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జాస్మిన్ షఫీ, చొప్పరపు మాధవి శివ, విద్యుత్ ఏఈ పవన్ కుమార్, ఎల్.ఎం. వెంకటయ్య, తిరుపతయ్య, కాజా మొద్దీన్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో బహుమతులు

విశాలాంధ్ర-కొమరోలు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజుపాలెం నందు శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో పాఠశాలలో వ్యాసరచన పోటీలు గత నెలలో నిర్వహించడం జరిగింది వాటిలో నరవా సమితి స్థాయిలో పాఠశాల స్థాయిలో ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలో ప్రథమ,ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఈరోజు సత్య సాయిబాబా 99 పుట్టినరోజు సందర్భంగా సత్యసాయి సేవా సమితి బాధ్యతలు బాలకృష్ణారెడ్డి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు మెమొంటోలు ప్రశంస పత్రంలో ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు చేతులమీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బాధ్యులు బాలక్కారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి మెమోలు మరిన్ని సాధించాలని క్రమశిక్షణతో బాగా చదవాలని తెలిపారు.

స్టడీ మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ దర్శి రామకృష్ణ శనివారం పూల సుబ్బయ్య కాలనీలోని మునిసిపల్ హైస్కూల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్‌కు సంబంధించిన మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు. అలాగే 550 అంత కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు మంచి బహుమతి ఇస్తానని ప్రకటించారు. విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేసిన డాక్టర్ దర్శి రామకృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ఎస్.ఎ.ఎల్. రవికుమార్ ధన్యవాదాలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తి వెంకటేశ్వర్లు, టీచర్లు కె.వి.రమణారెడ్డి, కె.వెంకటేశ్వరరావు, సుధాకర్, బాదుల్లా, శ్రీనివాసరెడ్డి, ఆదిలక్ష్మి, సువర్చల రాణి, జయప్రకాష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పొన్నలూరు : విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని నేటి బాలలే రేపటి పౌరులని ఎస్సై అనుక్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు శనివారం నాడు మండలంలోని పొన్నలూరు జూనియర్ కాలేజీ నందు విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బాలబాలికలకు సైబర్ నేరాలపై అవగాహన నియంత్రణలో యువత పాత్ర ఈవిటీజింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలకు ఎలాంట ఇబ్బందులు తలెత్తిన వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

26న చీమకుర్తిలో మోగా జాబ్ మేళ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26న చీమకుర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మూడు కంపెనీలతో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ యాదవ్ తెలిపారు. ఇందూస్ ఇండ్ బ్యాంక్, జెర్సీ డైరీ, బ్రహ్మ సాయి ఎడ్యుకేషన్ సొసైటీ మూడు కంపెనీలు ఈ మేళాలో పాల్గొననున్నట్లు తెలిపారు.

జాతీయ రహదారిపై లారీ దహనం

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలం వల్లూరు గ్రామం రైస్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి కేబుల్ లోడుతో వెళ్తున్న లారీ దగ్ధమైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు డబ్ల్యూ బి41హెచ్0502 నంబరు గల లారీ కేబుల్ వైర్లోడుతో కలకత్తా నుండి కొట్టాయం వెళ్తూ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెల్లరేగి పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు, సింగరాయకొండ సిఐ హజరత్తా టంగుటూరు ఎస్సై బి నాగమల్లేశ్వరరావు సమాచారం తెలిసిన వెంటనే హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకొని మంటలు చెలరేగుతున్న లారీని ఫైర సిబ్బంది సహాయంతో మంటలని అదుపు చేశారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఫైబర్ నరాల పట్ల విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని వెలిగండ్ల ఎస్సై మధుసూదన్ రావు కోరారు. శనివారం మండలంలోని మండలంలోని పి.నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థుల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలు నడవడికను వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ మంచి మార్గంలో నడిచే విధంగా సూచనలు ఇవ్వాలని పిల్లల సన్మార్గంలో నడిచినప్పుడే తల్లిదండ్రులకు సమాజంలో పేరు ప్రతిష్టలు దక్కుతాయని తెలిపారు నేటి సమాజంలో దురవెసనాలకు అలవాటు పడి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటున్నారని అన్నారు ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ సూచనల మేరకు బాలికలు ఎవరైనా మీ పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నట్లయితే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని, రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ఈ క్రమంలో పిఎన్ వరానికి చెందిన మస్తాన్ భార్యకి ఎస్సై 5000 వేల రూపాయలు చెక్కును వెలిగండ్ల ఎస్సై మధుసూదన్ రావు చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రాండ్ క్రిస్మస్ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండల పరిధిలోని జీసస్ హీలింగ్ టెంపుల్ నందు గ్రాండ్ క్రిస్మస్ గోడపత్రికలను పాస్టర్స్ యూనియన్ కమిటీ నాయకులు ఆవిష్కరించడం జరిగినది. డిసెంబర్ మాసం 5వ తేదీ గురువారం సాయంత్రం 6:00 గంటలకు ఆర్సియం చర్చ్ గ్రౌండ్ నందు 'దోర్నాల మండల క్రిస్టియన్ ఇవాంజిలిస్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్' ఏర్పాటు చేయుటకు నిర్ణయించుట జరిగినదని పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పూర్ణకంటి.జేమ్స్ తెలియజేయడం జరిగింది. ఈ గ్రాండ్ క్రిస్మస్‌కి ముఖ్య వర్తమానికులుగా గుడివాడ పట్టణం నుంచి దివార్‌ఆఫ్ కర్మేల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు దైవజనులు కిరణ్ పాల్ విచ్చేయుచున్నారు. దోర్నాల మండల, పరిసర గ్రామాలలో ఉన్న ప్రజలందరిని ఈ గ్రాండ్ క్రిస్మస్‌కి ప్రేమ పూర్వకముగా ఆహ్వానించుచున్నాము. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు యలకపాటి ఇశ్రాయేలు, ఉపాధ్యక్షులు బుట్టి పాల్ స్పర్జన్, సెక్రటరీ సింగా ఏసన్న, ట్రెజరర్ యలకపాటి ప్రేమన్న, జాయింట్ సెక్రటరీ యలకపాటి రంజిత్ రాజు, రికార్డు రైటర్ దుండి డేవిడ్ రాజు, దేవుని దాసులు పాస్టర్ బి.అగస్టీన్, సింగా యేసుదానం, యమ్ అశోక్, యమ్ చంద్రశేఖర్, బి సుబ్బయ్య, యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

విశాలాంధ్ర epaper.visalaandhra.com ఆదివారం 24 । నవంబర్ । 2024

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-రావర్ల : మండలంలోని అనుమలవీడు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణములో శనివారము అనేక రకాలైనటువంటి నేరేడు మహా గని చెర్రీ మొక్కలను నాటారు. హైస్కూల్ హెడ్మాస్టర్ ఎం బాలరాజు మాట్లాడుతూ చెట్లును మనం కాపాడితే ఆ చెట్లు మనల్ని కాపాడుతుంటాయని మానవాళి మనుగడకు అవసరమైన సంపదలలో. వృక్షరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తుందని వాతావరణ కాలుష్య నివారణకు పర్యావరణ పరిరక్షణకు జీవవైద్యమునకు ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి సహాయ ఉపాధ్యాయుడు సుధాకర్ తోడ్పాటు అందించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి రాజేశ్వరి శివకుమార్ నాగేందర్ రెడ్డి రాజశేఖర్ మహన్ ఇక్బాల్ పాల్గొన్నారు.

అపరాల సాగుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు రబీ సీజన్లో అపరాలు సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని పోలవరం గ్రామంలో శనివారం కేవీకే దర్శి వారి ఆధ్వర్యంలో సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాల పథకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు మినుము టీ బిజి-104 రకం, ఒక్కొక్కరికి 10 కేజీల చొప్పున 25 మంది రైతులకు ఎస్ ఎంఎస్ టి.వెంకటేశ్వర్ రెడ్డి అందించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో అపరాలు పంట సాగులో తీసుకోవాల్సిన చర్యలైన విత్తన శుద్ధి, కలుపు యాజమాన్యం, పురుగులు, తెగుళ్ళు, యాజమాన్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, వీ ఏ ఏ గజ్జె ప్రదీప్, రైతులు కొర్రపాటి బుచ్చిబాబు, మురళి, ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మోకాళ్ళ కీళ్ల మార్పిడి మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నేడు ఆదివారం 24న కనిగిరి పట్టణంలోని స్థానిక అమరావతి గ్రౌండ్స్ నందు ఉచిత మెగా మోకాళ్ళ కీళ్ల మార్పిడి చికిత్స వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది.కావున ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 08402- 272727. 7095061555 నెంబర్లను సంప్రదించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

లక్ష్మినరసింహ స్వామి సన్నిధిలో 'ఆకుపాటి'

విశాలాంధ్ర-పామూరు : శివ కేశవులకు ఇష్టమైన కార్తీకమాసం శనివారం రోజున శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి (మాలకొండ)ని టీడీపీ యువనాయకులు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి శేష వస్త్రం, వేద ఆశీర్వచనం, తీర్ధ ప్రసాదాలును ఆలయ నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో ఆకుపాటి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కేజీబీవీలో బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష

విశాలాంధ్ర-పిసీపల్లి : బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష కార్యక్రమం ద్వారా 0 నుండి 18 ఏళ్ల లోపు పిల్లల్లో 44 ఆరోగ్య సమస్యలను గుర్తించి వారికి పరీక్షలు చేసి ఉచిత చికిత్స అందించడం జరుగుతుందని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మంజుల అన్నారు. శనివారం బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని కేజీబీవీ ఉన్నత పాఠశాలలో 79 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మంజుల మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అంగన్వాడీలు పాఠశాలలు ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చిన్నతనంలోనే పిల్లల్లో వ్యాధులు లోపాలను గుర్తించి సత్వర చికిత్స అందించి ఆరోగ్యాంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం అని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మంజుల మండల విద్యాశాఖ అధికారి సంజీవి కేజీబీవీ ప్రిన్సిపాల్ సుజాత సిహెచ్‌ఓ లక్ష్మీ సుజాత రేణుకాదేవి పాల్గొన్నారు.

మహారాష్ట్రలో విజయంతో బీజేపీ సంబరాలు

విశాలాంధ్ర-గిద్దలూరు : మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి ఘన విజయం పట్ల బీజేపీ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ హర్షం వ్యక్తం చేశారు మొత్తం 288 సీట్లకుగాను 230 సీట్లు బిజెపి గెలిచి తన సత్తా చాటిందని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పనితీరుకు ఈ విజయం నిదర్శనమని అన్నారు. కృషిచేసిన జాతీయ నాయకత్వానికి ఆ రాష్ట్ర ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అక్రమ మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-పిసీపల్లి : పిసీపల్లి మండలంలోని పెద ఇర్లపాడు గ్రామానికి చెందిన మైలా మాల్యాద్రి అక్రమంగా ఎలాంటి అను మతులు లేకుండా మద్యం అమ్ముతున్నారని పక్కా సమాచారం మేరకు స్థానిక జి కోటయ్య తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అతని వద్ద 10 క్వార్టర్ మద్యంను బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎస్సై తెలిపారు. అనంతరం అతనిపై కేసు నమోదు చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించి నట్లయితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

భగవాన్ సత్య సాయి బాబా జయంతి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాలలోని శ్రీ సత్య సాయి బాబా దేవాలయంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సత్య సాయి బాబా ఆలయంలో సాయిబాబాకు భజన కార్యక్రమాలు, మరి సత్సంగ కార్యక్రమాలు అనంతరం పల్లకి సేవ. కార్యక్రమాలు నిర్వహించారు. అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి, సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయిబాబా 99వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాపెద్ద దోర్నాల ఎస్సై వి.మహేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా పుట్టినరోజు పురస్కరించుకొని, సత్య సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లను ఎస్ ఐ వి మహేష్ చేతుల మీదుగా బీదలకు బహూకరించారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి బాబా సేవ సమితి జిల్లా అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి, గజ్జవల్లి శేఖర్, మొగిలి గుప్తా, కిషోర్, పుల్లారావు, కంచర్ల చెన్నయ్య గౌడ్, ఈశ్వరయ్య, సత్య సేవ భక్తులు, మహిళా భక్తురాళ్ళు పాల్గొన్నారు.

కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ డే

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 76వ ఎన్‌సిసి దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ బి మాల్యాద్రి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నియమ,నిబద్ధతలకు నిలువెత్తు రూపమే నేషనల్ క్యాడెట్ కార్ప్స్ అని, ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణపై అవ గాహన కలిగించారు. ఎఎన్ఓ మహ్మద్ ఇక్బాల్ బాషా మాట్లాడుతూ ఎన్‌సిసి విద్యార్థుల క్రమశిక్షణ, కర్తవ్యదీక్ష,నిస్వార్థ సేవలే వారి ప్రత్యేకతను చాటుతాయని, సమాజంలో వారికి గౌరవాన్ని, గుర్తింపును ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు

ఓటు కార్డులు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-కంభం : ఓటర్ నమోదు కార్యక్రమం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం కంభం పట్టణంలోని 54 పోలింగ్ కేంద్రం వద్ద కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చని, అలాగే ఏవైనా డోర్ నెంబర్లు తప్పులు ఉన్న, ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరొక పోలింగ్ కేంద్రానికి ఓటర్లు

మార్చుకునే అవకాశం ఉందని అలాగే ఫోటో మరియు పేర్లు తప్పు ఉన్న మార్చుకోవచ్చని టీడీపీ ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అత్తర్ షేక్ హుస్సేన్ (దాదా) తెలిపారు ప్రతి ఒక్క ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. రెవెన్యూ అధికారులు 54వ బిఎల్ఓ షేక్ కరీముల్లా పోలింగ్ కేంద్రాల సూపర్వైజర్ మున్వర్ అలీ టీడీపీ నాయకుడు నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని పార్టీ కార్యకర్తలకు సానుభూతిపరులకు టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి కోరారు. శనివారం మండలంలోని పద్మాపురం, ఎస్సీ కాలనీలలో టిడిపి 118 సభ్యత్వాలను చేయించారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని కలిగి ఉండడం వల్ల కార్యకర్తలకు సానుభూతిపరులకు నాయకులకు గతంలో రెండు లక్షల ఇన్సూరెన్స్ ఉండేదని ఇప్పుడు దానిని ఐదు లక్షలకి పెంచడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ కార్యకర్తలకు సానుభూతి పరులకు భరోసా కల్పించేందుకే ఈ యొక్క ఇన్సూరెన్స్‌ని ఇవ్వడం జరుగుతుందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలతో మండలంలోని అన్ని గ్రామాలలో సభ్యత్వం నమోదుచేసి పార్టీ సభ్యులకి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి చోడవరం మాజీ సర్పంచ్ సానా జైపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తుముల మహేష్ రెడ్డి, యువత అధ్యక్షులు దేవేర్ల మాల్యాద్రి, అక్కి బ్రహ్మ రెడ్డి కోలా నరేష్ చెంచు రామయ్య పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కంభం : పట్టణంలోని వాసవి జూనియర్ కళాశాల నందు శనివారం కంభం ఎస్సై బి.నరసింహారావు విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలపై మరియు గంజాయి, డ్రగ్స్, మద్యం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, అలాగే మహిళలు, బాలికలపై నేరాలు, రోడ్డు ప్రమాదాలు,బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.

బాధితులకు అండగా సీఎం సహాయ నిధి

– ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : బాధితులకు అండగా సీఎం సహాయ నిధి భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొ రేట్ స్థాయిలో వైద్యం పొందలేని,పేద మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిది ద్వారా బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకి బాధితుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొ రేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశా లలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్య మంత్రి సహాయ నిధిని కూటమి ప్రభు త్వం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించ డంతో పాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నా రని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన సీఎంకు, ఎమ్మెల్యే నరేంద్రవర్మ రాజుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర – చీరాల : విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని డాక్టర్ బాబురావు అన్నారు. శనివారం చీరాల వుడ్ నగర్లోని ప్రభుత్వ బాలికల వసతి గృహానికి పదివేల రూపాయలు విలువచేసే టీవీని డాక్టర్ బాబురావు అందజేశారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాలంటే విద్యే మార్గమన్నారు. ప్రభుత్వ హాస్టల్లో చదివే విద్యార్థులు ఇంట్లో ఉన్నట్లుగానే భావించేలా టీవీ అందించానని చదివాక కాసేపు రిలీఫ్ అయ్యేందుకు అవకాశం కల్పించానన్నారు.ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి అనుకున్న లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుభాషిణి హాస్టల్ వార్డెన్ విజయ కుమారి, విద్యార్థినిలు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎముకల వైద్యులను నియమించాలని ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర – చీరాల : చీరాల ప్రభుత్వ వైద్యశా లలో సంవత్సర కాలంగా ఎముకల,కీళ్ల నిపుణులు లేకపోవటంతో దివ్యాంగులతో పాటు సాధారణ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా అన్నారు.శనివారం చీరాల ఎమ్మెల్యే మద్దులూరు మాల కొండయ్యను కలిసి చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎముకల వైద్య నిపుణులను నియమించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ చీరాల ప్రభుత్వ వైద్యశాలలో సంవత్సర కాలంగా ఎముకల కీళ్ల నిపుణుల వైద్యుడు లేకపోవడంతో దివ్యాంగులతో పాటు సాధారణ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.చీరాల ప్రభుత్వ వైద్యశాల చుట్టుపక్కల ఉన్న పలు నియోజకవర్గాలలోని ప్రజలతో పాటు దివ్యాంగులు కూడా ఎంతోమంది వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ పొందటానికి ఎక్కువగా వస్తుంటారన్నారు. విషయాలన్నీ నిశితంగా విన్న చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి వైద్యుడిని నియమించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. బాపట్ల జిల్లా దివ్యాంగ నాయకులు గురవయ్య, జి.దుర్గారావు, సురేష్ పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

విశాలాంధ్ర – బాపట్ల : శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ విడుదల చేశారు. శాసనమండలికి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను స్థానిక కలెక్టరేట్లో శనివారం ఆయన విడుదల చేశారు.ఉమ్మడి గుంటూరు పరిధిలోని బాపట్ల జిల్లాకు చెందిన 12 మండలాల నుంచి 20వేల 387 ఓట్లు నమోదయ్యాయన్నారు. అందులో 12,833 మంది పురుష ఓటర్లు ఉండగా 7,500 మంది మహిళ ఓటర్లు, ఇతరులు మరో నలుగురు ఉన్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు నమోదైన ఓటర్ల జాబితా వివరాలను ఆయన తెలిపారు. గ్రాడ్యుయేషన్ పొందిన వారంతా తమ ఓటు హక్కు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన చెప్పారు.గుంటూరు జిల్లా పరిధిలోని శాసనమండలి ఎన్నికలకు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల విభాగం ఇన్‌ఛార్జి పర్యవేక్షకులు షేక్ షఫీ పాల్గొన్నారు.

స్వామివారికి మంత్రులు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర–పర్చూరు: పర్చూరు వైజంక్షన్ వద్ద వేంచేసియున్న శ్రీఅభయాంజనేయ స్వామివారిని శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్, రూన్సీ దంపతులు, రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్, విజనరీ లీటర్ అవార్డు గ్రహీత, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దీనికి ముందు మంత్రులు గొట్టిపాటి, అనగాని, ఎమ్మెల్యే ఏలూరిని ఆలయ ముఖద్వారా వద్ద నుండి వేదమంత్రాలతో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అన్నదాన కార్యక్ర మం జరిగింది. బాపట్ల ఆర్డీఓ గ్లోరీయా, తహశీల్దార్ బ్రహ్మయ్య, కమిటీ అధ్యక్షులు కోట హరిప్రసాద్, కూటమి నాయకులు ఉన్నారు.

ఎస్టీయు బాపట్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ టెస్ట్

విశాలాంధ్ర – పిట్టలవానిపాలెం : ఎస్టీయు బాపట్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిజాంపట్నం, పిట్టలవానిపాలెం మండలాల శాఖల సహకారంతో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి ఎన్ఎంఎంఎస్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ మోడల్ టెస్ట్‌ను చందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా విద్యాశాఖా ధికారి ఎస్.పురుషోత్తం హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అర్హత సాధించి ఆర్థిక చేయూతకు అర్హత సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువులో బాగా రాణించి తద్వారా పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని,మంచి నడవడిక కలిగి ఉండాలని విద్యార్థులకు కోరారు.బాపట్ల జిల్లా వ్యాప్తంగా 463 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.వీరిలో ప్రథమ బహుమతి పీతా సాకేత్ జిల్లా పరిషత్ హై స్కూల్ నిజాంపట్నం 122 మార్కులు, రెండవ బహుమతి మన్నెం లక్ష్మీధర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపట్నం,119 మార్కులు, మూడవ బహుమతి వై.దినేష్ నాగసాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేటేరు 116 ఉత్తమ మార్కులు సాధించారని నిర్వాహకులు తెలిపారు.అత్యధిక మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పీవీ పాలెం ఎంఈఓ వెంకటేశ్వరరావు, నిజాంపట్నం ఎంఈఓలు శోభాచంద్, శేషు గోపాలం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనకవల్లి, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గుడివాడ అమరనాథ్, రాష్ట్ర కౌన్సిలర్ చందా నరసింహారావు, గౌరవ అధ్యక్షులు చందు వెంకటేశ్వరరావు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి నూర్ భాషా సుభాని, ప్రసాద్, వెంకట సుబ్బారావు, పిట్టలవానిపాలెం మండల శాఖ అధ్యక్షులు ఈమని సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి జి.రమేష్ బాబు, మండే ప్రభాకర్ రావు, నిజాంపట్నం మండల అధ్యక్షులు తులసీదాస్, చుండూరు మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్, నగరం మండల ప్రధాన కార్యదర్శి తోట శివయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర – అద్దంకి : పట్టణంలోని గాజుల పాలెంలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు రోగులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా ఇమ్యూనైజెన్ (టీకాలు) అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం గాజుల పాలెం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను డాక్టర్ వెంకటేశ్వరరావు సందర్శించి అక్కడ ప్రస్తుతం జరుగుతున్న క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే ప్రోగ్రాంలో భాగమైన పాఠశాలల పిల్లలకు వైద్యులు అందజేస్తున్న వైద్య సేవలు, అంగన్వాడిసెంటర్స్‌లో జరుగు 4 డీఏస్ స్క్రీనింగ్, నిర్వహణ యుపిహెచ్‌సి గాజుల పాలెం హాస్పటల్లో జరుగుతున్న ల్యాబరేటరీ సేవలను పర్యవేక్షించారు. స్థానిక వైద్యాధికారి గొట్టిపాటి జయసింహ, జిల్లా సిహెచ్ఓ డాక్టర్ నాగేశ్వరరావు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కమాండర్ మాజీ సైనిక సంఘాల ప్రతినిధులు భేటీ

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : గుంటూరు శ్యామల నగర్‌లోని ఎన్ సీసీ గ్రూప్ హెడ్ క్వార్టర్స్ కార్యాలయంలో మాజీ సైనికు లకు సంబంధించిన పలు సమ స్యలపై మాజీ సైనికులకు ఎన్ సీసీ క్యాంటీన్‌లో అందుతున్న సౌకర్యాలపై ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్ఎం చంద్ర శేఖర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు చర్చించారు. కార్యక్రమంలో గుంటూరు మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో–ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు,ఉమ్మడి గుంటూరు జిల్లా కో–ఆర్డినేషన్ కమిటీ సెక్రటరీ నరసింహం, గుంటూరు అసోసియేషన్ సత్యనారాయణ, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, తదితరుల పాల్గొన్నారు.

ఒకరికి ఒకరు సహాయపడాలి

విశాలాంధ్ర చీరాల: నాయి బ్రహ్మణులు దరు ఐక్యంగా ఉంటూ, ప్రతి ఒక్కరూ ఒకరికి ఒకరు సహాయ సహ కారాలు అందిస్తూ సామాజి కంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. విజయవాడ పున్నమి ఘాట్‌లో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివాహ వేదిక పరిచయం రాష్ట్ర కార్యవర్గం, జిల్లాల నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఎస్పి రవీంద్రబాబు, డిప్యూటీ కలెక్టర్ ఎం.శ్రీని వాస్‌లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ సంఘానికి బాపట్ల జిల్లా నుండి బాపట్ల జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ తాడివలస దేవరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భానవరపు శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శిగా నూతలపాడు గ్రామానికి చెందిన కలవకురి బసవేశ్వరరావుని రాష్ట్ర అధ్యక్షులు మార్కా పురం కనకారావు నియమించారు. వివాహ పరిచయ వేదికలో 700 మంది పైగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య, కనుపర్తి జానకి రావు, తూళ్లూరి సూరిబాబు, కనుమలు సురేష్, భట్టిప్రోలు శ్రీనివాస్, కాశీ, రామాంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

రాజశేఖర్‌కు సత్కారం

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా నియమితులైన సలగల రాజశేఖర్ బాబుని బాపట్ల ఎంపీడీవో బాబురావు అయన కార్యాలయంలో శాలువా పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.కష్టపడి అంచెలు అంచెలుగా ఎదిగి తనకు కంటూ ప్రత్యేకమైన గుర్తి ంపు తెచ్చుకున్నారన్నారు.పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ నమ్మ కం అయినా నాయకునికి బాపూడా ఛైర్మన్ పదవి దక్కడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్ అండ్ ఆర్డీ పులి శరత్‌బాబు, ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

రోడ్డును ఎమ్మెల్యే పరిశీలన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని బోయినవారి పాలెం నుండి కుంకలమర్రు గ్రామం వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులను చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య పరిశీలించారు. నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ది కార్యక్రమాలు పరిశీలించారు. అవసరమైన సూచనలు అందించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామస్తుడు బోయిన సురేష్ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మంజూరు అయిన రూ.1,39,611 చెక్కును అందజేశారు. సురేష్ కుటుంబ సభ్యులు తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండ య్యకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఉన్న సచివాలయంను తనిఖీ చేశారు. సచివాలయం సిబ్బందితో మాట్లాడారు. విధినిర్వహణలో జవాబు దారీతనంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో గుద్దంటి చంద్రమౌళి, గంజి పురుషోత్తం, రవీంద్ర, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏలూరికి శుభాకాంక్షలు వెల్లువ

విశాలాంధ్ర - మార్టూరు : విజనరీ లీడర్ అవార్డు గ్రహీత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయానికి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎమ్మెల్యే ఏలూరిని పూలమాలలో శాలువాలు పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. అభిమాన నాయకుడికి విజనరీ లీడర్ అవార్డు రావడంతో స్వీట్లు పంచిపెట్టి ఆనందం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతున్న నిత్య కృషివలుడికి సముచిత గౌరవం దక్కిందని కొనియాడారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ఎమ్మెల్యే ఏలూరితో సాధ్యమ న్నారు. జై ఏలూరి జై జై ఏలూరి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మైనారిటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ అబ్దుల్ రజాక్, బీసీ నాయ కులు శివరాత్రి శ్రీనివాసరావు తెదేపా నాయకులు, కార్యకర్తలు ఏలూరి అభిమానులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర - రేపల్లె : భారత ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమా ణాలకు అనుగుణంగా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని రేపల్లె మండల తహసీల్దార్ మొర్ల శ్రీనివాసరావు అన్నారు. శనివారం రేపల్లె మండల తాసిల్దార్ కార్యాలయంలో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యము కొనుగోలు సీజన్ 2024-25 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రేపల్లె మండలం వ్యవసాయ శాఖ అధికారి ఆర్. విజయ్ బాబు అధ్యక్షత వహించారు.మండల వ్యవసాయ శాఖ అధికారి విజయబాబు మాట్లాడుతూ క్వింటాల్ ధాన్యం మద్దతు ధర రూ.2300లు,75 కిలోల దాన్యం మద్దతు ధర రూ.1725లు,40 కిలోల బస్తా ధర రూ.920 లుగా నిర్ణయించినట్లు ఏవో తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఏవో కోరారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, సివిల్ సప్లై టెక్నికల్ అసిస్టెంట్లు,రైస్ మిల్ యజమానులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ సందర్శన

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు శనివారం స్థానిక సబ్ స్టేషన్ ను లెర్నెట్ ఎలక్ట్రానిక్ ఒకేషనల్ ట్రైనర్ షేక్ మషీర ఆధ్వర్యంలో సందర్శించారు. ఇండస్ట్రియల్ సందర్శనలో స్థానిక సబ్ స్టేషన్ సందర్శనకి వెళ్లారు. ఏఈ లక్ష్మీ రాజేష్ విద్యుత్‌ను ఎలా ఉత్పత్తి చేస్తారు ఎలా నిర్వహిస్తారు అని విద్యార్థులకు అవగాహన పరిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై తిరుప తయ్య,నరసింహం పాల్గొన్నారు.

పాస్ పోర్ట్ పోయినది

మార్టూరు గ్రామ కాపురస్తురాలు పఠాన్ ఆసిఫా కౌసర్ (22) తండ్రి షబ్బీర్ తెలియజేయునది ఏమనగా నా తాలూకు ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది. స్థానిక హనుమంతరావు కాలనీ నుండి మార్టూరు సెంటర్‌కు వస్తుండగా X3842663 నెంబర్ గల ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది ఎవరికైనా దొరికిన యెడల ఈ కింది చిరునామాకు సమాచారం ఇవ్వగలరు.

పఠాన్ ఆసిఫా కౌసర్, తండ్రి షబ్బీర్
గొట్టిపాటి హనుమంతరావు కాలనీ, మార్టూరు
ఫోన్ : 99125 14906

గోవా బీచ్‌కు ధీటుగా సూర్యలంక బీచ్‌ను తీర్చిదిద్దుతా

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గోవా బీచ్‌కు ధీటుగా బాపట్ల సూర్యలంక బీచ్‌ను తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్య లంక బీచ్‌ను రానున్న రోజులలో సుందర నందనంగా తీర్చిదిద్ది పర్యాటకులను మరింతగా ఆకర్షం చేందుకు బీచ్‌లో సకల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. బీచ్‌లోకి జంతువులు ప్రవేశించి అపరిశుభ్రం కానివ్వకుండా ఫెన్సింగ్ ఏర్పాట్లు చేసి మూడు ప్రాంతాల్లో గేట్లు ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా పార్కింగ్ కొరకు షెడ్లను నిర్మించి టోల్ గేట్ రుసుము తీసివేస్తామని పర్యాటకులకు ప్రత్యేక ఏర్పాట్లు కల్పిస్తామన్నారు.ఏడాదిలో నాలుగు సార్లు బీచ్ ఫెస్ట్, యూత్ ఫెస్ట్ వంటి సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.24 గంటల పాటు బీచ్‌లో ప్రైవేటు సెక్యూరిటీ ఏర్పాటు చేస్తామన్నారు. 15 మంది గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేసి స్నానాల సమయంలో ప్రమాదాలు గురి కాకుండా పర్యవేక్షిస్తామన్నారు. బాపట్ల సూర్యలంక మార్గంలో నగరవనం అభివృద్ధి చేసి పర్యాటకులను ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపే విధంగా అక్కడ ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన ఫిష్ ఆంధ్రా లక్ష్యం నెరవేరలేదని సూర్య లంక బీచ్‌లో ఉన్న షాపులను పూర్తిగా తొలగించి ఒకే చోట వాటిని నిర్మించి ప్రస్తుతం ఉన్న వాళ్ళకి అద్దెకి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ షాపులను అక్కడ నుంచి తొలగించాల్సి వస్తుంది అన్నారు. వీటన్నిటికీ మూడు కోట్లు ఖర్చవుతుంది అన్నారు. అందుకు అవసరమైన నిధులను సమకూర్చేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు.

సుచరిత కుటుంబానికి అండగా ఉంటాం

- జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో రూ.10 లక్షల ఆర్ధిక సాయం
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున

విశాలాంధ్ర-చీరాల : బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఉంటామని, రాష్ట్రంలో మరెక్కడా ఈపురు పాలెంలో జరిగిన హత్యలాంటి ఘటన జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షుడు మేరుగ నాగార్జున అన్నారు.శనివారం చీరాల నియో జకవర్గ పరిధిలోని ఈపురుపాలెంలో అత్యంత పాశవికంగా హత్యకు గురైన పముజుల సుచరిత కుటుంబ సభ్యు లను పరామర్శించి పది లక్షల రూపాయల చెక్కును వైఎస్ ఆర్‌సీపీ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా మేరుగ నాగార్జున, నియోజకవర్గ అధ్యక్షులు కరణం వెంకటేష్‌లు మాట్లాడుతూ జరిగిన ఘటన అమానుషమని చనిపోయిన సుచరితను తిరిగి తీసుకురాలేమన్నారు. సుచరిత కుటుం బానికి అన్ని వేళలా అండగా ఉంటామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పది లక్షల రూపాయలు చెక్కును బాధిత కుటుంబానికి అందజే యమని ఆదేశించారన్నారు. ఘటన జరిగిన సమయంలో మోకాలి ఆపరేషన్ సందర్భంగా రాలేకపోయానని మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారన్నారు. మానవ సమాజంలో ఇటువంటి ఘటనలు అమానుషమని నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలని సుచరిత కుటుంబానికి అండగా నిలిచి ఉంటామన్నారు. కార్యక్రమంలో చీరాల మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వచ్ఛత కార్యక్రమం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎన్‌సీసీ దినోత్సవంలో భాగంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు సూర్యలంక బీచ్‌లో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహి ంచినట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనా రాణి తెలిపారు. సుమారు 40 మంది ఎన్ సీసీ విద్యార్థులు ఉదయం 9.30 నుంచి మధ్యా హ్నం 11.30 వరకు బీచ్ పరిసర ప్రాంతాల్లో పడివున్న ప్లాస్టిక్ ఇతర తిను బండారాల వ్యర్థ పదార్థాలను తీసివేసి బీచ్‌కు కొత్త అందాలను కూర్చార న్నారు. ముఖ్యంగా కార్తీక మాసంలో తీరాన్ని దర్శించే వేలాది మంది పర్యాట కుల సౌకర్యార్థం వారు ఈ పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. చెత్త నిల్వ ఉన్న చోట వాతావరణం కలుషితమై యాత్రికులు అంటు వ్యాధులకు గురయ్యే ప్రమాదముందని ముందు జాగ్రత్త చర్యగా ఈ స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని కళాశాల ఎన్‌సీసీ అధికారి డాక్టర్ జి.వినయ్ కుమార్ ఆధ్వర్యంలో మెరైన్ పోలీసులు, స్విమ్మర్ పోలీసుల సహకారంతో నిర్వహించినట్లు వివరించారు.

ఖైదీలు చట్టాలపై అవగాహన ఉండాలి

- రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - రేపల్లె : సబ్ జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు న్యాయ స్థానాలలో అమలు చేస్తున్న చట్టాలు వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కలిగి ఉండాలని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సాయంత్రం రేపల్లె సబ్ జైల్‌లో ఖైదీలకు వివిధ చట్టాలు అమలు వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి రేపల్లె మండల న్యాయసేవ అధికారసంస్థ ఆధ్వర్యంలో ఖైదీలకు న్యాయ విజ్ఞాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్, అరెస్టులు, బెయిలు, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందవచ్చు దానికి సంబంధించిన చట్టాలు గురించి ఖైదీలకు వివరించారు.సబ్ జైల్లో అందుతున్న భోజన వసతులు ఇతర సదుపాయాల గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి రూపశ్రీ, సబ్ జైలు అధికారి టి.వెంకటేశ్వరరావు,జైలు సిబ్బంది,కోర్టు సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుళ్లు ఖైదీలు పాల్గొన్నారు.

ఘనంగా దర్శకులు అనిల్ రావిపూడి జన్మదినం

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రముఖ సినీ దర్శకులు అనిల్ రావిపూడి జన్మదిన వేడుకలను స్వగ్రామం చిలుకూరి వారి పాలెంలో తల్లిదండ్రులు, అనిల్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.కృపారావు సమక్షంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు.అభిమానులు గ్రామస్తులతో కలిసి కేక్‌కట్ చేశారు. తక్కువ టైంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని గ్రామస్తులు తెలిపారు. పటాస్, సుప్రీం, రాజా ది గ్రేట్, ఎఫ్ 2, ఎఫ్3, సరిలేరు నీకెవ్వరు, భగత్ కేసరి, వంటి సూపర్ హిట్ సినిమాలు తీసి ప్రేక్షకులలో మంచి గుర్తింపు తెచ్చుకున్నరు.ప్రస్తుతం హీరో వెంకటేష్‌తో సంక్రాంతికి వస్తున్నాం మూవీ షూటింగ్ పూర్తి చేసుకోబోతుందని, సంక్రాంతికి ఈ మూవీ రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో తల్లిదండ్రులు రావిపూడి బ్రహ్మయ్య,అనంతలక్ష్మి, పి.కృపారావు, కె.జీవన్ బాబు,కరణం శీను, పద్మారావు, శ్యామ్, వీరయ్య, గంగయ్య, కే.రంగనాయక్, పి.రమేష్, జి.రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సెల్ షాపు ప్రారంభం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండల కేంద్రమైన నిజాంపట్నం బస్టాండ్ సెంటర్లో బొమ్మిడి కామరాజు ఏర్పాటు చేసిన హిమిత్ మొబైల్స్ షాపును శనివారం టీడీపీ సీనియర్ నాయకులు,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపట్నంలో మొబైల్స్ షాపును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సెల్ షాపు ఏర్పాటుతో తీర ప్రాంత సెల్ వినియోగదారులు కొత్త మొబైల్స్,సర్వీసింగ్‌ల కొరకు పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా సౌకర్యంగా ఉంటుందన్నారు. మొబైల్ సెల్ వినియోగదారులకు మంచి సేవలు అందించి మన్ననలు పొందాలని అలాగే సెల్ షాపు మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో భూశంకర్, కన్నా నరసింహారావు,ఇమ్రాన్ ఖాన్, బొమ్మిడి నరసింహ, దాసరి బిక్షాలు,కూరగంటి ఖుషి బాబు, చిన్నబ్బాయి, ఎం.పసి, రాజేష్, నాగరాజు, అంతిరాజులు తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ ప్రముఖపాత్ర

– ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్

విశాలాంధ్ర – రేపల్లె : జూనియర్ క్యాడెట్ల విభాగంలో 2 సంవత్సరాల ఎన్‌సీసీ కోర్సులో మౌంట్ ఫోర్ట్ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన క్యాడెట్లకు ఏ సర్టిఫికెట్‌లను శనివారం ఎన్‌సీసీ 22ఎ ఆంధ్ర బెటాలియన్, నాయబ్ శుభేదర్ జ్యోతి సింగ్ అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛంద ప్రాతిపదికన పాఠశాల,కళాశాలల విద్యార్థులకు సైన్యం, నావిక దళం, ఎయిర్‌ఫోర్స్ ట్రై సర్వీసెస్‌లో శిక్షణ అందజేయడం కోసం ఏర్పడిన భారత సాయుధ దళాల యువ విభాగం నేషనల్ క్యాడేట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) అన్నారు.మన భారత దేశ సైన్యంలో సిబ్బంది కొరతను భర్తీ చేసే లక్ష్యంతో భారత రక్షణ చట్టం ప్రకారం 1948లో ఎన్‌సీసీ ఏర్పాటైంద న్నారు. దేశంలోని యువతను క్రమశిక్షణ, దేశభక్తి కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ ప్రముఖపాత్ర పోషిస్తుంది అన్నారు. శిక్షణ పొంది వివిధ ఎన్‌సీసీ కోర్సుల్లో ఉత్తీర్ణులైన ఎన్‌సీసీ క్యాడెట్లకు కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రయోజనాలు అందజేస్తోందన్నారు. సీ సర్టిఫికెట్లు సాధించిన క్యాడెట్లకు ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో రిజర్వే షన్లు ఉంటాయని, ఏ, బీ సర్టిఫికెట్లు పొందిన వారికి ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక అవకాశాలు ఉంటాయని, ప్రిన్సిపుల్ తెలిపారు. 22ఎ ఆంధ్ర బెటాలియన్, నాయబ్ శుభేదర్ జ్యోతి సింగ్,హవల్దార్ విజయ్ పాల్ సింగ్, పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్,వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్‌రెడ్డి, ఎన్‌సీసీ ఉపాధ్యాయులు, బాబావలి ఖాన్, హరికృష్ణ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఒంగోలు సదస్సుకు తరలిన నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : సనాతన ధర్మము సామాజిక న్యాయమా అనే అంశంపై ఒంగోలు సీపీఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహిస్తున్న సదస్సుకు ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, డీకే ఎం యు జిల్లా కార్యదర్శి జిపి రామారావు, బండి తిరుపాల్, గుండా బత్తిని రమణయ్య, యర్రగుంట్ల కళ్యాణ్, గుండ్ల తోటి బ్రహ్మయ్య, రవి, బ్రహ్మయ్య తదితరు నాయకులు వెళ్లారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న సైబరు నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ బి శ్రీకాంత్ తెలిపారు శనివారం మండలంలోని హెచ్ నిడమానూరు గ్రామంలో కూనం రామిరెడ్డి జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలు ప్రమాదాలు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. గంజాయి డ్రగ్స్‌వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. బాలికలపై జరుగుతున్న నేరాలు గురించి వివరించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చర్యలు

విశాలాంధ్ర-దొనకొండ: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులపై గత 6 నెలల నుండి సామాజిక మాధ్య మాల్లో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలంటూ మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు శనివారం స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ దర్శి ఎమ్మెల్యే డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు తాము పిర్యాదు చేస్తున్నామన్నారు. ప్రతి నిత్యం సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు జగనన్న కుటుంబంపై తప్పుడు ప్రచారం చేస్తున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవటం బాధాకరమని, విష ప్రచారం చేసే వారిపై తప్పక చర్యలు తీసుకోవాలంటూ అర్జీ ద్వారా కోరారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, గొంగటి శ్రీకాంత్ రెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, తాళ్లూరి నగేష్, కె.నాగరాజు, కాలూరి రమణయ్య, విప్పర్ల సుబ్బయ్య, గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, విప్పర్ల చిన్నమల్లయ్య, ఎగ్గోని క్రిష్ణారెడ్డి, షేక్.రసూల్‌బాషా, ముజా యిద్, ప్రసాద్, సిహెచ్.నాగార్జున, మునగాల వెంకటయ్య తదితరులున్నారు.

చిన్నారి గగన దీపికకు మంత్రి సత్య ప్రసాద్ అభినందన

విశాలాంధ్ర – రేపల్లె : నియోజకవర్గంలోని పేటేరు గ్రామానికి చెందిన బొల్లిశెట్టి గగన దీపికకు ఇగ్నోస్ చార్మువరల్డ్ రికార్డ్ యంగెస్ట్ చైల్డ్ లాంగెస్ట్ హెయిర్ అవార్డ్ వచ్చినం దుకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ అభినం దనలు తెలిపారు. దీపిక తల్లిదండ్రులు టీడీపీ నాయకులు పంతాని మురళీధర్రావు, ధర్మతేజ రవిశంకర్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక శ్రీగౌతమీ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శనివారం నోట్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. దర్శి నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కుందుర్తి లక్ష్మణ్ నోట్ పుస్తకాలు సమకూర్చి విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు బాగా చదివి ఉజ్వల భవిష్యత్ పొందుకోవాలని లక్ష్మణ్ కోరారు. ప్రిన్సిపల్ రామయోగి, అడ్మిన్ నాని, టీడీపీ నాయకులు మోడి వెంకటేశ్వర్లు, కె.సుబ్బారావు, పి.చెన్నయ్య, యం.ఆంజనేయులు, షేక్.తోహిద్, బి.బాబు, ఫయాజ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిని సుందరంగా తీర్చిదిద్దటమే లక్ష్యం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని మునిసిపల్ చైర్మన్ కే డానియల్ జోసెఫ్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలో బహిరంగ మల మూత్ర విసర్జన రహిత పురపాలక సంఘంగా తీర్మానించినట్లు పురపాలక సంఘం పరిధిలోని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు, పట్టణంలోని పొదుపు మహిళా స్వయం సహాయక సభ్యులు వార్డు సభ్యులతో కలిసి బహిరంగ మల మూత్ర విసర్జన రహిత పట్టణంగా తీర్మానించామన్నారు. ప్రజలంతా సహకరించి బహిరంగ ప్రదే శాల్లో మల మూత్ర విసర్జన చేయకుండా ఉండాలని ఒకవేళ అలా చేస్తే రూ.500 జరిమానా, 10 రోజుల జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. తీర్మానంపై అభ్యంతరం ఉంటే పురపాలకసంఘము కార్యాలయంలో తెలియచేయాలని కమీషనర్ సూచించారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

విశాలాంధ్ర – యద్దనపూడి : పాఠశాల పూర్వ విద్యార్థుల చేయూత అభినందనీయమని పలువురా మండలంలోని అనంతవరం ఉన్నత పాఠశాలకు పాఠశాల పూర్వ విద్యార్థి కెనరాబ్యాంక్ చెన్నై సర్కిల్ ఆఫీస్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పెదవల్లి శ్రీనివాస్ లక్ష యాభై వేల రూపాయలతో పాఠశాల విద్యార్థులకు అవసరమైనటువంటి కంప్యూటర్ మానిటర్లు, సిపియు, ఇన్వర్టర్, టీవీ మానిటర్, కుర్చీలు, టేబుల్స్, వైట్ బోర్డులు, కలర్ ప్రింటర్‌లు సమకూర్చారు. దాత పెదవల్లి శ్రీనివాస్ దంపతులను పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. తాము ఎన్నో కష్టాలుపడి పొరుగూర్లకు వెళ్ళి చదువుకున్నామన్నారు. ఆనాడు పంటలు సరిగా పండక దుర్భర పరిస్థితుల్లో చదువు కొనసాగించామ న్నారు. ఈనాడు పాఠశాలల్లో ప్రభుత్వం,దాతల సహకారంతో అన్ని వసతులు ఏర్పడుతున్నాయని వీటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. విద్యార్థులు ఫోన్లతో సమయాన్ని వృధా చేయ కుండా పూర్తిగా చదువుపై దృష్టి సారించాలన్నారు.ఆనాటి ఉపాధ్యాయుల బోధనతో తాము ఎదిగామన్నారు.వారు తమకు క్రమశిక్షణ నేర్పి తమను తీర్చిదిద్దారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ మస్తాన్ బీ,మార్టూరు కెనరా బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్,పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాఘవరెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు తుర్లపాటి శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాసరావు,షేక్ శ్రీనివాసరావు,గుదే పాండు రంగారావు, పెదవల్లి రమేష్, పాఠశాల దాత కొల్లా వీరవసంతరావు కుమారుడు కొల్లా రమణ, నరేంద్ర, ఉపాధ్యాయుడు రావి శ్రీనివాసరావు పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె పండుగ పనులను ఎంపీడీవో పరిశీలన

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని బోధనపాడు గ్రామంలో జరుగుతున్న పల్లె పండుగ అభివృద్ధి పనులు పరిశీలించిన కురిచేడు ఇన్చార్జి ఎంపీడీవో అధికారి బాబు శనివారం పనులను, సచివాలయము సందర్శించారు. సచివాలయం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. అభివృద్ధి పనులు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామములో పల్లె పండుగ క్రింద జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి తెలుసుకున్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శితో పాటు సచివాలయం సిబ్బంది ఉన్నారు.

ఓటర్ నమోదు దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : సమ్మర్ రివిజన్‌లో భాగంగా శనివారం ఓటరు ప్రత్యేక క్యాంపెయిన్ బిఎల్వోలు అన్ని కేంద్రాల్లో నిర్వహించారు. ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6,8,7 వారాలను బిఎల్ఓలకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మండలంలో ని పెదారికట్ల చింతకుంట్ల, కొనకనమిట్ల గ్రామాల్లో మండల తహసీల్దార్ ఆవుల సురేష్ పర్యవేక్షించారు. పిఎల్ఓ లకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు దిలీప్ కుమార్ నర్సిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్ని గ్రామాల బిఎల్ ఓలు ఉదయం పదిగంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఎల్వోలు దిలీప్ కుమార్, నర్సిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి బిఎల్వోలు పాల్గొన్నారు

బెల్ట్ షాపులకు ఓనర్లే బాధ్యులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే మండలంలోని లైసెన్స్ పొందిన బ్రాంది షాపుల ఓనర్లదే బాధ్యత వహించ వలసి వస్తుందని ఒంగోలుసబ్ డివిజన్ పోలీస్ అధికారి రాయపాటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యన్. శ్రీకాంత్ బాబు అధ్వర్యంలో ఒంగోలు రూరల్ సర్కిల్ పరిధిలోని సంతనూతలపాడు మద్దిపాడు నాగులుప్పలపాడు మండలాల్లోని వైన్ షాప్ ఓనర్స్‌తో సమావేశాన్ని ఒంగోలు రూరల్ కార్యాలయ ఆవరణలో నిర్వహిం చారు. ఈ సమావేశం లో బెల్ట్ షాపులు, ఎమ్ ఆర్ పి రేట్లకు మించి మద్యం అమ్మకం మీద, టైమింగ్స్ ఓపెన్ డ్రింకింగ్ తదితర అంశముల మీద వివరించారు. బెల్ట్ షాపులు ఉంటే దానికి సంబంధిత వైన్ షాపు ఓనర్లని బాధ్యులను చేస్తూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ప్రతి వైన్ షాపులో సిసి కెమెరాలు అమర్చాలన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ లీలా, సుకన్య, సబ్ ఇన్ స్పెక్టర్లు శ్రీకాంత్, అజయ్ బాబు, ఏఎస్ఐలు వెంకటలక్ష్మి, రమేష్ , వైన్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

కిమ్స్ అధినేత బొల్లినేని భాస్కర్‌ను కలిసిన మాధవ ప్రసాద్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కిమ్స్ హాస్పటల్ అధినేత, చైర్మన్ బొల్లినేని భాస్కర్‌రావును శనివారం సికింద్రాబాద్ లోని కిమ్స్ హాస్పటల్‌లోని ఆయన చాంబర్‌లో మిట్ట పాలెం నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాముల పాటి మాధవప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. మాధవ ప్రసాద్ శాలువాతో సన్మానించి వారికి నారాయణ స్వామి చిత్రపటం అందజేశారు. కిమ్స్ అధినేత బొల్లినేని భాస్కర్‌రావును జిల్లాలోని పవిత్రపుణ్య క్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామిని దర్శించుకోవాలని ఆయన కోరగా త్వరలో తప్పకుండా వచ్చి నారాయణ స్వామి దేవస్థానాన్ని సందర్శిస్తానని ఆయన తెలిపినట్లు మాధవప్రసాద్ తెలిపారు.

స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం దిశగా ముందడుగు

– మంత్రి అనగాని సత్య ప్రసాద్

విశాలాంధ్ర – రేపల్లె : నూట అరవై అయిదు రోజులు పాలనలో 165 విజయాలతో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పరిపాలన సాగుతుందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం సాయంత్రం రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత పది రోజులుగా అసెంబ్లీ సమావేశాలు ఎంతో చర్చనీయాంశంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా సంక్షేమం అభివృద్ధి దిశగా అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రతిరోజు పలు అంశాలపై చర్చలు జరుపుతూ 29 బిల్లులను అసెంబ్లీలో జరిగిన సమావేశంలో ఆమోదించడం జరిగిందని మంత్రి తెలిపారు. పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు రావడం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కల్పించేం దుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌తో విజయాలతో పరిపాలన సాగుతున్నదని మంత్రి అన్నారు. విజన్ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం దిశగా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగుతున్నదని మంత్రి అన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి రాష్ట్రంలో రోడ్లు పరిస్థితి మెరుగవుతుందని గుంతలు లేని ఆంధ్రప్రదేశ్గా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి సారథ్యంలో మంత్రి వర్గం పనిచేసు న్నదని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరంగా ప్రభుత్వం ఆదుకునేందుకు ముం దుకు వస్తున్నదని అందులో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రేపల్లె ప్రాంతంలో రూ. 38 లక్షలకుపైగా ఎల్‌ఓసిలు చెక్కులు అందజేయడం జరిగిందని మంత్రి ప్రస్తావించారు. రేపల్లె ప్రాంతం లో త్వరలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శివప్రసాద్, జి.శ్రీనివాసరావు, దేవగిరి రవిశంకర్, ధర్మతేజ, జీవి నాగేశ్వరరావు, పంతాని మురళీధర్‌రావు, సాయి కుమార్, కె.వెంకటేశ్వరరావు, పట్టాభి రామారావు, వెనిగళ్ళశివ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సింధు కాలనీ పరిశీలన

విశాలాంధ్ర – చీరాల : వాడరేవు పంచాయతీ పరిధిలోని సింధు కాలనీని తహశీల్దార్ గోపీకృష్ణ శనివారం పరిశీలించారు. వాడరేవులో 15 ఏళ్ల క్రితం ఇళ్ల స్థలాలు మంజూరు చేయగా, ఇప్పటికీ, ఒక్క ఇంటి నిర్మాణం కూడా జరగలేదు. ఈ నేపథ్యంలో విశాలాంధ్ర దినపత్రికలో 'పేదోడికి అందని గూడు' కథనం శుక్రవారం ప్రచురితమైంది. దీంతోరెవెన్యూ యంత్రాంగం స్పందించింది. చీరాల రూరల్ పరిధిలోని వాడరేవు గ్రామ పంచాయ తీలో షుమారుగా వందకుపైగా ఇంటి నివేశన స్థలాల కోసం పేదలు సీపీఐ ఆధ్వర్యంలో అర్జీలు దాఖలు చేశారు. అనంతరం పట్టాలు పంపిణీ చేసినా, ఇళ్ల నిర్మాణం జరగలేదు. దీంతో మండల తహసీల్దారు గోపి కృష్ణ సింధు కాలనీని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గుంటూరు ఛానల్ పనులు ప్రారంభించండి

– సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ఏలూరి



విశాలాంధ్ర–పర్చూరు : పర్చూరును సస్య శ్యామలం చేసే గుంటూరు ఛానల్ పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును పర్చూరు పత్తిపాడు, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, బూర్ల రామాంజనేయులు కోరారు. శనివారం సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించే పనులు ప్రారంభిస్తే అనేక గ్రామాలకు తాగునీరు, 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. గుంటూరు ఛానల్ అన్నదాతల ఎనిమిది దశాబ్దాల కల అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో గుంటూరు జిల్లా యామర్రు నుంచి పర్చూరు వరకు సుమారు 29.4 కి. మీ. కాలువ పొడగింపునకు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. తర్వాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పనులను రద్దు చేసిందన్నారు. భూ సేకరణ చేపట్టి ఈ ఛానెల్ పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. ఈ పనులు పూర్తి చేస్తే గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని ప్రత్తిపాడు, యద్ద పాడు, చిలకలూరిపేట, పెదనందిపాడు, పర్చూరు మండలాలలోని 50 గ్రామాలకు త్రాగునీరు,48 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం లభిస్తుందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. విజనరీ లీడర్ అవార్డు పొందిన ఎమ్మెల్యే ఏలూరిని సీఎం అభినందించారు. అవార్డు రావడంపై ఆనందం వ్యక్తం చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన మంత్రి సత్యప్రసాద్

విశాలాంధ్ర – రేపల్లె : నియోజకవర్గ పరిధిలోని చెరుకుపల్లి మండలం తూర్పుపాలెం గ్రామానికి చెందిన పి.దుర్గ దీక్షిత్ తండ్రి యానాద్రిరావు అనారోగ్య ంతో బాధపడుతున్న సందర్భంగా వైద్య ఖర్చులు కొరకు అవసరమగు రూ. 14 లక్షలు ఎల్‌ఓసి(సీఎంఆర్ఎఫ్) లెటర్‌ను దుర్గ దీక్షిత్ కుటుంబ సభ్యులకు మంత్రి అనగాని సత్యప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు ఏ.శివ ప్రసాద్, ఎం.రామకృష్ణ, ఎం.ఆర్.కే మూర్తి, డి.రాంబాబు, కే.వెంకటేశ్వరరావు, ఎన్.పున్నారావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరడతాం

విశాలాంధ్ర – రేపల్లె : పోరాట మార్గంగానే సమస్యలను పరిష్కరిస్తూ నిరంతరం ఉపాధ్యాయులను చైతన్యం చేసే సంఘం యుటిఎఫ్ అని యుటిఫ్ జిల్లా కార్యదర్శి ఎన్నికల పరిశీలకులు ఎంవిబి సుబ్రహ్మణ్యం,ఎన్నికల అధికారి బి.వినోద్ కుమార్ అన్నారు. యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం హాల్లో జరిగింది. ఎన్నికల అధికారిగా బి.వినోద్ కుమార్ వ్యవహరించారు. పరిశీలకులుగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.వి.బి సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వివి సుబ్బారావు,ఆర్థిక కార్యదర్శి కె.పున్నారావు, గౌరవ అధ్యక్షులు వి.రాధాకృష్ణ మూర్తి, ఉపాధ్యక్షులు ఏం.నవీన్ కుమార్,మహిళా ఉపాధ్యక్షులు టీ.ఉదయభాను ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులచే ఎన్నికల పరిశీలకుడు బి.వినోద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల తమవంతు బాధ్యతగా పనిచేస్తామని నూతన కమిటీ వివరించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర – నిజాంపట్నం : ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని అలాగే ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడుతుందని యూటీఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు జే.వినయ్ కుమార్,రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య అన్నారు. శుక్రవారం నిజాంపట్నం యూటీఎఫ్ మండల కార్యాలయంలో జరిగిన స్వర్ణోత్సవ మహాసభలో ముఖ్యఅతిథులుగా వారు హాజరై మాట్లాడారు. అప్రెంటిస్ రద్దు, రీ గ్రూప్ స్కేల్ సాధించడంలో యూటీఎఫ్ చేసిన కృషిని వారు కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన నిజాంపట్నం మండల నూతన కమిటీ ఎన్నికల అధికారిగా సిహెచ్ బాపయ్య,పరిశీలకులుగా జే.వినయ్ కుమార్ వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా వై.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఎండి హుస్సేన్, గౌరవాధ్యక్షులుగా సిహెచ్ గణేష్ రావు, సహాధ్యక్షులుగా ఓ.నాగరాజు, సహాధ్యక్షురాలుగా ఎన్.సుధారాణి, కోశాధికారిగా యు. కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీని జిల్లా కౌన్సిలర్ డి.హరిబాబు, మాలిక్, కే.రాజేష్, మార్క్, ఓ.మహేశ్వరరావు, సాంబయ్య, సుబ్బారావు, ఆంజనేయులు, సుభాని ఖాన్, మండలంలోని ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు.

రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర – నిజాంపట్నం : రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తహసీల్దార్ షాకీర్ పాషా,మండల వ్యవసాయ అధికారి కె.శారద అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతు సేవ కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి,ప్రభుత్వం మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఖరీఫ్ 2024-25 కనీస మద్దతు ధర కింద సాధారణ రకం క్వింటా ధాన్యం రూ. 2300లు,75 కేజీల ధాన్యానికి రూ. 1725,40 కేజీల ధాన్యానికి రూ. 920. గ్రేడ్ ఏ రకం క్వింటా ధాన్యానికి రూ. 2320,75 కేజీల ధాన్యానికి రూ. 1740,40 కేజీల ధాన్యానికి రూ.928 లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింద న్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారులు,మధ్యవర్తులకు అమ్ముకొని మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కనీసం మద్దతు ధరలు పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విఏఏలు, విఆర్ఓలు,రైస్ మిల్లర్లు, రైతులు పాల్గొన్నారు.